ఆర్కే-5 గనిపై ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, కార్మికులు

సురక్షిత పనివిధానంతో ప్రాణాలకు రక్ష

శ్రీరాంపూర్, జూలై 24 : సురక్షితమైన పని విధానంతోనే ప్రాణాలకు రక్ష అని బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జీఎం కేహెచ్ఎన్ గుప్తా పేర్కొన్నారు. శ్రీరాంపూర్ ఆర్కే-5 గనిపై సోమవారం కార్మికులకు సేఫ్టీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గనిలో ప్రమాదాలు అరికట్టేలా సురక్షిత పని విధానాలు, పద్ధతుల అమలుపై, భద్రత అవగాహన డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగులు పని ప్రదేశాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రక్షణతో కూడిన పని విధానాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఏబీసీడీ సేఫ్టీ కల్చర్ గుర్తుంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామగుండం సింటాస్ ఇన్‌చార్జి శర్మ, శ్రీరాంపూర్ ఏరియా రక్షణాధికారి శ్రీధర్ రావు, గ్రూప్ ఏజెంట్ ఏవీ రెడ్డి, గని మేనేజర్ అబ్దుల్ ఖదీర్, గ్రూప్ ఇంజినీర్ వీరన్న, రక్షణ అధికారి శివయ్య, సంక్షేమ అధికారి రణదీప్ గౌడ్, పిట్ ఇంజినీర్ రాధాకృష్ణ, అండర్ మేనేజర్ ఎల్లయ్య, వర్క్‌మన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, సూపర్‌వైజర్లు, మైనింగ్ స్టాఫ్, పిట్ సెక్రటరీ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఎన్ఎండీసీ క్రికెట్ టోర్నీలో
సింగరేణి టీం జైత్రయాత్ర

- వరుసగా రెండు మ్యాచ్‌ల విజయంతో సెమీస్‌కు..

క్రికెట్ టోర్నీలో ప్రతిభ చూపుతున్న సింగరేణి క్రీడాకారులు

శ్రీరాంపూర్, జూలై 24 : హైదరాబాద్‌లో జరుగుతున్న ప్రతిష్టాత్మక ఎన్ఎండీసీ క్రికెట్ టోర్నీలో సింగరేణి జట్టు చక్కటి ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నది. మొత్తం 8 ప్రభుత్వ రంగ సంస్థలు తలపడుతున్న ఈ టోర్నీలో గ్రూప్-ఏలో సింగరేణి సహా ఈసీఐఎల్, మిధానీ, ఎన్ఆర్ఎస్ఈ జట్లు ఉన్నాయి. గ్రూప్-బీలో ఎన్ఎండీసీ, బీఎస్ఎన్ఎల్, బీహెచ్ఈఎల్, హెచ్ఏఎల్ జట్లు ఉన్నాయి. సింగరేణి జట్టు ఈ నెల 16న ఈసీఐఎల్ మైదానంలో ఈసీఐఎల్‌తో జరిగిన మ్యాచ్‌లో 15 పరుగుల తేడాతో విజయం సాధించింది. అలాగే 23న హైదరాబాద్‌లోని విజయ్ ఆనంద్ గ్రౌండ్‌లో మిధానీ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో 16 పరుగుల తేడాతో విజయ ఢంకా మోగించింది. దీంతో గ్రూప్-ఏలో నాలుగు పాయింట్లతో అగ్రస్థానం సాధించడంతో పాటు ఇంకో లీగ్ మ్యాచ్ మిగిలి ఉండగానే సెమీ ఫైనల్ లోకి ప్రవేశించింది. సింగరేణి జట్టు విజయంలో కెప్టెన్ శశికాంత్, మిడిలార్డర్ ఆటగాడు శశ్వంత్, బౌలర్లు జగదీష్, హరికిషన్, చిరంజీవి కీలక పాత్ర పోషించారు.

విజన్ ఉన్న నాయకుడు కేటీఆర్

- రాష్ట్రాన్ని పారిశ్రామికంగా, ఐటీ రంగంలో అభివృద్ధి చేస్తున్న ఘనత ఆయనదే
- టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి
- సింగరేణి వ్యాప్తంగా జన్మదిన వేడుకలు

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి కే తారకరామారావు మంచి విజన్ ఉన్న నాయకుడు అని, రాష్ట్రాన్ని పారిశ్రామికంగా, ఐటీ రంగంలో అభివృద్ధి చేస్తున్న ఘనత ఆయనకే దక్కుతుందని టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి అన్నారు. సింగరేణి వ్యాప్తంగా బీఆర్ఎస్, టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో గనులు, విభాగాలపై సోమవారం మంత్రి కేటీఆర్ 47వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌లు కట్ చేసి, స్వీట్లు పంచారు. ఆయా చోట్ల ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర, సింగరేణి అభివృద్ధికి మంత్రి కేటీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని పలువురు పేర్కొన్నారు.

రెబ్బెన : గోలేటి డిస్పెన్సరీలో కేక్ కట్ చేస్తున్న బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు, నాయకులు

శ్రీరాంపూర్, జూలై 24 : శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే-5 గనిపై ఏరియా ఉపాధ్యక్షుడు కే సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మిర్యాల రాజిరెడ్డి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఉపాధ్యక్షులు డీకొండ అన్నయ్య, మంద మల్లారెడ్డి, ఏరియా చర్చల ప్రతినిధులు పెట్టం లక్ష్మణ్, వెంగల కుమారస్వామి, బ్రాంచ్ సెక్రటరీ పానుగంటి సత్తయ్య, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ ఇప్ప భూమయ్య, ఏరియా నాయకులు అడ్డు శ్రీనివాస్, పొగాకు రమేశ్, అన్వేష్ రెడ్డి, గొర్ల సంతోష్, వెంకటరాజం, లక్ష్మీనారాయణ, కందుల శంకరయ్య, మాధవ రెడ్డి, మొగిలి కుమార్, సిరికొండ రాజయ్య పాల్గొన్నారు.

మందమర్రిలో..

మందమర్రి, జూలై 24 : మందమర్రి పట్టణంలో బీఆర్ఎస్, టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో మూడో జోన్ కాలనీలోని రామాలయం ఆవరణలో గల శివాయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు మేడిపల్లి సంపత్, బడికెల సంపత్, ఓ రాజశేఖర్, ఈశ్వర్, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాళ్లు, సోషల్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం..

మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు శ్రీపతి నగర్‌కు చెందిన నిరుపేద కుటుంబం గడ్డం స్వరూప-ఐలయ్య దంపతుల కూతురు అక్షయకు ఉన్నత విద్యాభ్యాసం కోసం బాల్క ఫౌండేషన్ సహకారంతో బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు రూ.20 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జే రవీందర్, పట్టణ ఇన్‌చార్జి బత్తుల శ్రీనివాస్, సీనియర్ నాయకులు బోరిగం వెంకటేశ్, మేడిపల్లి మల్లేశ్, ముస్తఫా, పల్లె నర్సింగ్, వైద్యం ప్రసాద్, ఎండీ ఇసాక్, గొర్రె రాంచందర్, శ్రీశైలం, ఎండీ ఇసాక్, రాకం సంతోష్, కనకం రవీందర్, రాం సురేశ్, వేల్పుల కిరణ్, సట్ల సంతోష్, ఆకారం రమేశ్, ఆడెపు వేణు, సోషల్ మీడియా ఇన్‌చార్జీలు విరుగురాల వికాస్, సీపెల్లి సాగర్, బెల్లం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కాసిపేట, జూలై 24 : మందమర్రి ఏరియా కాసిపేట-1, 2 ఇంక్లైన్ గనుల్లో నిర్వహించిన వేడుకల్లో టీబీజీకేఎస్ పిట్ సెక్రెటరీ కారుకూరి తిరుపతి, సెగ్గం శ్రీనివాస్, మాస్కా రమేశ్, కొత్తపల్లి ఉదయ్, పిరిసింగుల రాజు, కాసిపేట గనిలో వొడ్నాల రాజన్న, నాయకులు జాడి శివ కార్మికులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి ఏరియాలో..

రెబ్బెన, జూలై 24 : బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి సింగరేణి డిస్పెన్సరీలో నిర్వహించిన వేడుకల్లో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి సంగెం ప్రకాశ్‌రావు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ డిస్పెన్సరీ గోలేటి ఇన్‌చార్జి పీ రాజు, మండల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కైర్‌గూడ ఓసీపీలో టీబీజీకేఎస్ పిట్ కార్యదర్శి కార్నాథం వెంకటేశం, జీఎం కమిటీ సభ్యులు మారిన వెంకటేశ్వర్లు, గజ్జెల్లి చంద్రశేఖర్, నాయకులు భాస్కరాచారి, ఓరం కిరణ్, రామ్మోహన్, జూనియర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

తాండూర్, జూలై 24 : బీపీఏ ఓసీపీ-2 గనిపై, ఏరియా వర్క్‌షాప్‌లో పిట్ సెక్రటరీలు బూర శ్రీనివాస్, కందుల తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో టీబీజీకేఎస్ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సంగెం ప్రకాశ్‌రావు, ఏరియా వర్క్‌షాప్ పిట్ కార్యదర్శి కందుల తిరుపతి, ఏరియా నాయకులు సంపత్‌రావ్, చంద్రకుమార్, ఎంపీ వెంకటేశ్, పార్థసారథి, దస్తగిరి, టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

మందమర్రి : కేకే-5గనిపై కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు

తాండూర్: బీపీఏ ఓసీపీ-2లో టీబీజీకేఎస్ నాయకులు, కార్మికులు

కాళేశ్వరంలో
పలువురు ప్రముఖుల పూజలు

కాళేశ్వరం, జూలై 24 : శ్రీ కాళేశ్వర, ముక్తీశ్వర స్వామి వారి ఆలయంలో భూపాలపల్లి మాజీ ఎస్పీ సురేందర్ రెడ్డి, ఎన్టీపీసీ డైరెక్టర్ సునీల్ కుమార్ సోమవారం దర్శించుకున్నారు. వేర్వేరుగా వచ్చిన వీరికి ఆలయ రాజగోపురం వద్ద అర్చకులు మర్యాద పూర్వక స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ధర్మకర్తలు అడప సమ్మయ్య, రాంరెడ్డి, అరెల్లి సత్యనారాయణ గౌడ్ శేష వస్త్రాలతో సన్మానించారు. అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించారు.

మాజీ ఎస్పీని సత్కరిస్తున్న అర్చకులు

ఇంకుడుగుంతలతో
భూగర్భ జలాలు వృద్ధి

మహదేవపూర్, జూలై 24 : ఇంకుడు గుంతలతో భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని స్వచ్ఛ సర్వేక్షణ్ రీజినల్ కోఆర్డినేటర్ వెంకటేశ్ అన్నారు. మండల కేంద్రంతో పాటు బొమ్మాపూర్ గ్రామంలో సోమవారం గ్రామీణ స్వచ్ఛ సర్వేక్షన్-స్వచ్ఛ భారత్ అభియాన్ పథకం ద్వారా నిర్మించిన సామూహిక ఇంకుడు గుంతల పని తీరును ఎంపీడీవో రవీంద్రనాథ్‌తో కలిసి పరిశీలించారు. నూతనంగా నిర్మించనున్న ఇంకుడు గుంతలకు మార్కింగ్ చేశారు. చేపట్టిన పనులు వారంలోగా పూర్తి చేయాలని సూచించారు. ఇంటింటికీ ఇంకుడు గుంత నిర్మాణంతో పరిసరాల పరిశుభ్రత సాధ్యమవుతుందన్నారు. స్వచ్ఛ గ్రామంగా మహదేవపూర్‌ను తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ద్వారా వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటున్నామని సర్పంచ్ శ్రీపతిబాపు తెలిపారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బన్సోడ రాణిబాయి అధ్యక్షతన స్వచ్ఛ సర్వేక్షణ్‌పై జీపీ కార్యదర్శులు, ఎఫ్ఏలకు అవగాహన కల్పించి దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో ప్రసాద్, ఓడేటి పద్మారవీందర్ రెడ్డి, రమేశ్, సమ్మయ్య, సతీశ్, రాజ్ కుమార్, రాజు, కిరణ్ పాల్గొన్నారు.

రెసిడెన్షియల్ వర్క్‌షాప్‌నకు ఉద్యోగులు

వర్క్‌షాప్‌లో పాల్గొన్న సింగరేణి ఉద్యోగులు

శ్రీరాంపూర్, జూలై 24 : జైపూర్‌లో జరుగుతున్న రెసిడెన్షియల్ వర్క్‌షాప్‌నకు సింగరేణి యాజమాన్యం ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం సభ్యులను ఎంపిక చేసినట్లు శ్రీరాంపూర్ ఏరియా ఆ ఉద్యోగుల సంఘం కన్వీనర్ డేగల ప్రవీణ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో ఇంప్లిమెంటేషన్ ఆఫ్ రిజర్వేషన్ పాలసీ ఎలా అమలు కావాలో తెలుసుకొని వివరించేందుకు ఈ ఉద్యోగులను పంపడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ వర్క్‌షాప్‌నకు సింగరేణి ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ శ్రీరాంపూర్ ఏరియా నుంచి పీ రమేశ్ డీవైఎఫ్ఎం, బీ సుశీల్ కుమార్ (డీవైపీఎం), దేవి శ్రీనాథ్ (జనరల్ మజ్దూర్), సీహెచ్ నాగరాజు (డ్రిల్ ఆపరేటర్), ఎం శ్రీనివాస్ (ఈపీ ఆపరేటర్), బీ రామారావు (హెడ్ ఓవర్‌మన్) ఎంపికైనట్లు తెలిపారు. వీరిని ఎంపికను హర్షిస్తూ యాజమాన్యానికి, డైరెక్టర్ (పా) బలరాంకు కృతజ్ఞతలు తెలిపారు.

రిటైర్డ్ కార్మికుడికి ఏరియర్స్ అందజేత

శ్రీరాంపూర్, జూలై 24 : శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే-6 గనిలో విరమణ పొందిన కార్మికుడు సీహెచ్ కనకయ్యకు సోమవారం సీఎంపీఎఫ్ రివైజ్డ్ పెన్షన్ ఏరియర్స్ ఆర్డర్‌ను డీవైజీఎం అరవిందరావు అందించారు. కనకయ్యకు పెన్షన్‌కు సంబంధించిన ఏరియర్స్ రూ.1,69,944 ఆర్డర్‌ను అందించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పీఎం కాంతారావు పాల్గొన్నారు.

ఏరియర్స్ చెక్కు అందజేస్తున్న డీవైజీఎం